
Villa Marie Degree College For Women
(AFFILIATED TO OSMANIA UNIVERSITY)
An ISO 9001:2015 Certified Institution
Road Safety Awareness
session by
Hyderabad Traffic Police
Sri G Shankar Raju
Asst. Commissioner of Police
Traffic Training Institute, Begumpet
26TH SEPTEMBER 2023
TRAFFIC AWARENESS
Follow traffic rules, save your future
Venue : APJ Abdul Kalam Auditorium
Time : 12:00 pm
Target Audience: II Year Students
STOP

HYDERABAD TRAFFIC POLICE
Villa Marie Degree College For Women
(AFFILIATED TO OSMANIA UNIVERSITY)
An ISO 9001:2015 Certified Institution
Road Safety Awareness

HYDERABAD TRAFFIC POLICE
Villa Marie Degree College For Women
(AFFILIATED TO OSMANIA UNIVERSITY)
An ISO 9001:2015 Certified Institution

HYDERABAD TRAFFIC POLICE
Villa Marie Degree College For Women
(AFFILIATED TO OSMANIA UNIVERSITY)
An ISO 9001:2015 Certified Institution
Road Safety Awareness
session by
Sri G Shankar Raju
Asst. Commissioner of Police

ఈనాడు
epaper.eenadu.net

మైనర్లు వాహనాలు నడపడం ప్రమాదకరం

అవగాహన కల్పిస్తున్న ఏసీపీ శంకర్ రాజు

భైరతాబాద్, న్యూస్‌టుడే: మైనర్లు, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం ప్రమాదకరమే కాకుండా నేరమని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఏసీపీ జి.శంకర్ రాజు హెచ్చరించారు. మంగళవారం సోమాజిగూడలోని రాజ్ భవన్ రోడ్డులో గల విల్లామేరీ మహిళా డిగ్రీ కళాశాలలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చన్నారు. వాహనదారులు, ప్రజలలో మార్పు వచ్చినప్పుడు మాత్రమే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయన్నారు. కార్యక్రమంలో పంజాగుట్ట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ డి.గిరి, కళాశాల అధికారులు, బేగంపేట ట్రాఫిక్ అధికారులు పాల్గొన్నారు.

Date : 27/09/2023 EditionName : GREATER HYDERABAD
PageNo : 08

ఆంధ్రప్రభ

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతిఒక్కరూ కృషిచేయాలి

- ఏసీపీ జి.శంకరరాజు

అవగాహన కార్యక్రమానికి హాజరైన విద్యార్థినిలు

సోమాజిగూడ, సెప్టెంబర్ 26(ప్రభ న్యూస్) : మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, చట్ట ప్రకారం నేరమని ఏసీపీ జి.శంకరరాజు అన్నారు. పంజాగుట్ట ట్రాఫిక్ పోలీసు స్టేషన్ పరిధిలోని బేగంపేట టిటిఐ స్టాఫ్ ఆధ్వర్యంలో విల్లా మేరీ డిగ్రీ ఉమెన్స్ కాలేజీలో ట్రాఫిక్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ శంకరరాజు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అని తెలిపారు. రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి అని సూచించారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు కాలేజీ విద్యార్థినిలకు మైనర్ డ్రైవింగ్‌లపై ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థి దశ నుండి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని సూచించారు. మైనర్లు ఎట్టి పరిస్థితుల్లో కూడా వాహనాలు నడపవద్దని తెలిపారు. కారణము లేని మరణం ఒక రోడ్డు ప్రమాదం మాత్రమేనని, వాహనదారులు తప్పకుండా రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ఇరువైపులా ఏర్పాటు చేసిన సైనింగ్ బోర్డ్స్, సూచనలు, సలహాలు పాటిస్తూ సేఫ్టీగా డ్రైవింగ్ చేసి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. వేగంగా వెళ్లే వాహనానికి, సాధారణ స్పీడ్‌తో వెళ్లే వాహనానికి తేలిక 15 నిమిషాలు మాత్రమే తేడా ఉంటుందని తెలిపారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, కారు నడిపేటప్పుడు సీటు బెల్టు ధరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రతి సంవత్సరం భద్రత వారోత్సవాలు ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు ప్రజలలో మార్పు వచ్చినప్పుడు మాత్రమే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. రోజురోజుకు వాహనాల రద్దీ పెరుగుతుందని దాన్ని దృష్టిలో ఉంచుకొని సేఫ్టీ సెక్యూరిటీగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. రాంగ్ రూట్లో ఎట్టి పరిస్థితుల్లో వాహనం నడపవద్దని తెలిపారు. పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు పార్కు చేసుకోవాలని రోడ్డుకు అడ్డదిడ్డంగా వాహనాలు పార్కు చేయవద్దని తెలిపారు. జరిమానా ఫైన్లు వేయడం మా అభిమతం కాదని ప్రమాదాల నివారణ గురించి రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై మాత్రమే జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఫిలోమినా, కార్యదర్శి చిన్నమ్మ, జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్ రావు, ప్రిన్సిపాల్ రేవతి, కాలేజీ సిబ్బంది, విద్యార్థినిలు, ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ

విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న ఏసీపీ శంకర్ రాజు

లైసెన్సు లేకుండా వాహనం నడపొద్దు

- ఇయర్ ఫోన్స్‌తో డ్రైవింగ్ ప్రమాదకరం: ఏసీపీ శంకర్ రాజు

ఖైరతాబాద్, సెప్టెంబర్ 26 : డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనం నడుపరాదని, అలా చేస్తే యజమానికి జరిమానా తప్పదని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏసీపీ శంకర్ రాజు తెలిపారు. సోమాజిగూడలోని 'విల్లా మేరీ మహిళా కళాశాల'లో రోడ్డు భద్రత, నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. కొందరు ఇయర్ బడ్స్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, ఇయర్ ఫోన్స్ పెట్టుకొని వాహనాలు నడుపుతుంటారని, అలాంటి వారి వల్ల పాదచారులతో పాటు ఇతర వాహనదారులకు ప్రమాదకరంగా ఉంటుందని, సాధారణంగా, వేగంగా నడిపిన వాహనాలకు కేవలం 15 నిమిషాల తేడా మాత్రమే ఉంటుందన్నారు. డ్రంక్ డ్రైవ్‌లో మొదటి, రెండు సార్లు దొరికితే జరిమానాలు, సాదారణ జైలు ఉంటుందని, మూడో సారి దొరికినా, 200 దాటినా నేరుగా జైలు శిక్ష పడడంతో పాటు లైసెన్సు రద్దు, వాహనాలు జప్తు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్, కరస్పాండెంట్ డాక్టర్ ఫిలోమినా, కార్యదర్శి చిన్నమ్మ, సహాయ కార్యదర్శి శ్రీనివాస రావు, ప్రిన్సిపాల్ రేవతి, పంజాగుట్ట ట్రాఫిక్ సీఐ డి.గిరి, సిబ్బంది వెంకట్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.